క్లుప్తంగా

క్యాన్సర్‌పై అవగాహన పెంచుకోవాలి

• రెడ్‌క్రాస్ చైర్మన్ ప్రసాద్

నెల్లిమర్ల రూరల్: క్యాన్సర్ వ్యాధిపై గ్రామీణ ప్రాంత ప్రజలు అవగాహన పెంచుకోవాలని రెడ్‌క్రాస్ జిల్లా చైర్మన్ ప్రసాద్ సూచించారు. మండలంలోని బూరాడపేటలో శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వ్యాధిని ముందుగా గుర్తించగలిగితే మంచి ఫలితాలు సాధించవచ్చన్నారు. అనంతరం వైద్యులు వేణుగోపాల్, నిహారిక క్యాన్సర్ సంబంధిత అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో గ్రామపెద్దలు బెల్లాన రామారావు, సత్యనారాయణ, రెడ్‌క్రాస్ సిబ్బంది దురగాశి గౌరీశంకర్, రమణ, తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం నిల్వలపై ఆరా



చంద్రంపేటలో రైతుల వద్ద ఉన్న ధాన్యం నిల్వలను పరిశీలిస్తున్న ఏడీ త్రినాథస్వామి

నెల్లిమర్ల రూరల్: మండలంలోని కొండగుంపాం, చంద్రంపేట గ్రామాల్లో జిల్లా వ్యవసాయాధికారి త్రినాథస్వామి శనివారం పర్యటించారు. ఆయా గ్రామాల్లోని రైతుభరోసా కేంద్రాల పరిధిలో రైతుల వద్ద ఉన్న ధాన్యం నిల్వలపై ఆరా తీశారు. రైతులు అధైర్య పడొద్దని.. ధాన్యం పూర్తిగా కొనుగోలు చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో చీపురుపల్లి సహాయ వ్యవసాయ సంచాలకుడు కోటేశ్వరరావు, ఏఓ పూర్ణిమ, ఏఈఓ నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులపై ఒత్తిడి



మాట్లాడుతున్న ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పాకలపాటి రఘువర్మ

విజయనగరం పూల్‌బాగ్: ఉపాధ్యాయులపై అధికారుల ఒత్తిడి తీవ్రంగా ఉందని ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పాకలపాటి రఘువర్మ అన్నారు. శనివారం స్థానిక లక్కపందిరి వీధిలోని ఏపీటీఎఫ్ భవనంలో జిల్లా కార్యవర్గ సమావేశం షేక్ బుకారీబాబు అధ్యక్షతన జరిగింది. కార్యక్రమంలో రాష్ట్ర ప్రధానకార్యదర్శి కె. భానుమూర్తి, జిల్లా నాయకులు శ్రీనివాస్, సంపూర్ణలత, పి. తిరుపతి, రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

అర్హతే ప్రామాణికం



పథకాలను వివరిస్తున్న ప్రజాప్రతినిధులు, నాయకులు

గుర్ల: సంక్షేమ పథకాలను పార్టీలు, కులాలు, మతాలకు అతీతంగా, అర్హతే ప్రామాణికంగా అందిస్తున్నా మని జెడ్పీటీసీ శీర అప్పలనాయుడు, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.వి.సూర్యనారాయణ రాజు అన్నారు. మండల కేంద్రంలో నాలుగవ రోజు శనివారం 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు అందుతున్నాయా లేదా అని ఆరా తీశారు. పేదల సంక్షేమం కోసం పనిచేస్తున్న సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని అంతా ఆశీర్వదించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు పొట్నూరు సన్యాసినాయుడు, బెల్లాన బంగారునాయుడు, తోట తిరుపతిరావు, జమ్ము స్వామినాయుడు, ఇజ్జిరోతు ప్రసాద్, సతివాడ సీతారాం, చందక రమేష్ తదితరులు పాల్గొన్నారు.

53 మందికి కంటి పరీక్షలు

రేగిడి: మండలంలోని ఉప్పరనాయుడువలస గ్రామంలో శనివారం ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. ఈఐడీ ప్యారీ చక్కెర కర్మాగారం ఆధ్వర్యంలో హెల్పేజ్ ఇండియా సౌజన్యంతో విజయనగరానికి చెందిన పుష్పగిరి కంటి ఆస్పత్రి వైద్యులు డాక్టర్ బి.నాగరాజు పర్యవేక్షణలో శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా 53 మందికి కంటి పరీక్షలు చేసి ఏడుగురిని శస్త్రచికిత్సకు ఎంపిక చేశారు. వారికి ఉచితంగా ఆపరేషన్ చేయడంతో పాటు కళ్లద్దాలు, మందులు అందజేయనున్నట్లు డాక్టర్ నాగరాజు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ కరణం లక్ష్మి , ఎంపీటీసీ పాగిరి అప్పలనాయుడు, కరణం గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.

డ్రగ్స్ నిర్మూలనపై పోలీసుల ప్రచారం

రేగిడి: డ్రగ్స్ నిర్మూలనపై రేగిడి పోలీసులు ముమ్మర ప్రచారం చేస్తున్నారు. శనివారం మండలంలోని ప్రభుత్వ పాఠశాలలకు వెళ్లి మత్తు పదార్థాలు, డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే అనర్థాలను తెలియజేస్తూ వాల్‌పోస్టర్లను అతికించారు. ఈ సందర్భంగా ఎస్సై శ్రీనివాసరావు మాట్లాడుతూ యువత గంజాయి, కొకైన్, హెరాయిన్ తదితర మత్తు పదార్థాలకు బానిసై జీవితాలను నాశనం చేసుకోవద్దని కోరారు. మాదకద్రవ్యాలు కలిగి ఉండటం చట్టరీత్యా నేరమని, శిక్షలు కఠినంగా ఉంటాయన్నారు.

మంచి ముహూర్తాన...



ట్రాక్టర్లలో సామాన్లను తరలిస్తున్న నిర్వాసితులు



ట్రాక్టర్‌లోకి సామాన్లను ఎక్కిస్తున్న కూలీలు



ఖాళీ చేస్తున్న సర్పంచ్ గృహాన్ని పరిశీలిస్తున్న ఆర్డీఓ సూర్యకళ



పునరావాస కాలనీలకు తరలిపోతున్న నిర్వాసితులు

భోగాపురం: మాఘమాసం.. మంచి ముహూర్తం వేళ.. భోగాపురం మండలంలోని విమానాశ్రయ నిర్వాసితులు పునరావాస కాలనీల్లోని కొత్త ఇళ్లకు చేరుకుంటున్నారు. మరడపాలెం గ్రామానికి చెందిన 30 కుటుంబాలు శనివారం వారి గృహాలను ఖాళీ చేశారు. బొల్లింకలపాలెం, రెల్లిపేట, ముడసర్లపేట గ్రామాలకు చెందిన నిర్వాసితుల కోసం ప్రభుత్వం ఇప్పటికే గూడెపువలస, పోలిపల్లి రెవెన్యూ పరిధిలో విద్యుత్, తాగునీరు, కాలువలు, సీసీరోడ్లు, శ్మాసనవాటికలు, పాఠశాలలు, సూపర్ కాంప్లెక్స్ వంటి సకల సౌకర్యాలతో పునరావాస కాలనీలను ఏర్పాటు చేసింది. వీటికి నిర్వాసితులు చేరుకుంటున్నారు. గ్రామాలు ఖాళీ చేస్తున్న నిర్వాసితులు ఎటువంటి ఇబ్బందులు పడకుండా ఉండేందుకు ఆర్డీఓ సూర్యకళ, తహసీల్దార్ కోరాడ శ్రీనివాసరావు ట్రాక్టర్లతో పాటు కూలీలను, మధ్యాహ్న భోజనాన్ని ఏర్పాటు చేశారు. విమానాశ్రయ ప్రత్యేకాధికారి గిరడ అప్పలనాయుడు, గాం.దీ, సీఐ కేకేవీ విజయనాథ్, ఎస్సైలు మహేష్, కృష్ణమూర్తి, కొండపు కొత్తయ్యరెడ్డి, రెవెన్యూ సిబ్బంది సేవలందించారు.

సత్ప్రవర్తనే సామాజిక సేవకు మార్గం



రూరల్ సీఐ తిరుపతిరావును సత్కరిస్తున్న స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు

• రూరల్ సీఐ తిరుపతిరావు

విజయనగరం క్రైమ్: సత్ప్రవర్తన ఉంటే సామాజిక సేవ సులభంగా చేయవచ్చని, అటువంటి సేవలందించే వారికి తమవంతు ప్రోత్సాహం ఎప్పుడూ ఉంటుందని రూరల్ సీఐ టీవీ తిరుపతిరావు అన్నారు. శనివారం స్థానిక రూరల్ పోలీస్ కార్యాలయంలో జిల్లా స్వచ్ఛంద సంస్థల సమైక్య ప్రతినిధులు సీఐని సత్కరించారు. ఒడిశా రాష్ట్రం నుంకి గ్రామానికి చెందిన వ్యక్తి తన భార్య మృతదేహాన్ని భుజాలపై మోసుకుంటూ వెళ్లడాన్ని గమనించిన సీఐ వారికి అంబులెన్స్ సమకూర్చడం అభినందనీయమన్నారు. అలాగే ఎస్సై కిరణ్, అంబులెన్స్ డ్రైవర్ ఇబ్రాయిల్‌ను కూడా సత్కరించారు. కార్యక్రమంలో మాతృభూమి సేవా సంఘ కార్యదర్శి ఇప్పలవలస గోపాలరావు, స్పందన విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ సంఘ అధ్యక్షుడు కందివలస సురేష్, హేండ్స్ సంస్థ మనోజ్, విజయ పాటిజివ్ నెట్‌వర్క్ మజ్జి పద్మావతి, వీహెచ్‌ఓ రామకృష్ణ, సాయి, తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నెల్లిమర్ల రూరల్: సీతారామునిపేట 11 కేవీ లైన్ క్లియర్ పనులు చేపడుతున్న నేపథ్యంలో ఆదివారం పలు గ్రామాలకు విద్యుత్ సరఫరా ఉండదని ఏఈ కె. ఆనంద్‌కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. రామతీర్థం శివరాత్రి ఉత్సవాల నేపథ్యంలో విద్యుత్ సరఫరాలో ఆటంకం ఏర్పడకుండా ముందస్తు క్లియరెన్స్ పనులు చేపడుతున్నామని పేర్కొన్నారు. దీంతో గొర్లిపేట, అప్పయ్యపేట, టొంపలపేట, జగ్గరాజుపేట, సీతారామునిపేట, కొత్తపేట గ్రామాలకు ఉదయం 8 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు సరఫరా ఉండదని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

14న వాహనాల వేలం

విజయనగరం క్రైమ్: పట్టణంలోని వన్‌టౌన్, టూటౌన్ పరిధిలో వివిధ ఎక్సైజ్ కేసుల్లో సీజ్ చేసిన ఆటోలు, బైక్‌లు, వాహనాలను ఈ నెల 14న వేలం వేయనున్నట్లు సీఐలు వెంకటరావు, లక్ష్మణరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తిగల వారు నేరుగా వేలంలో పాల్గొనాలని కోరారు.

వైఎస్సార్‌సీపీ సోషల్ మీడియా కన్వీనర్ల నియామకం

నెల్లిమర్ల: వైఎస్సార్‌సీపీ సోషల్ మీడియా మండల కన్వీనర్లు, కో కన్వీనర్లుగా నెల్లిమర్ల నియోజకవర్గానికి పలువురిని నియమిస్తూ వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయం శనివారం ఉత్తర్వులు జారీ చేసింది. పూసపాటిరేగ మండల కన్వీనర్, కో కన్వీనర్లుగా కొవ్వాడ చిన్నారావు, పల్ల రమేష్, పాలూరి జగన్నాథం, మురళీరాజు.. నెల్లిమర్ల మండల కన్వీనర్, కో కన్వీనర్లుగా మామిడి దుర్గారావు, మజ్జి గణేష్, రేగాన ఉదయ ప్రసన్నకుమార్, కల్యాణం చంద్రశేఖర్, గురాన అమిత్ కుమార్.. డెంకాడ మండల కన్వీనర్, కో కన్వీనర్లగా నారు అప్పలరాజు, బడ్డుకొండ శంకరరావు, పిల్ల చిరంజీవి, పప్పల రాంబాబు, కోరాడ ప్రదీప్.. భోగాపురం మండల కన్వీనర్, కో కన్వీనర్లగా సీరపు వంశీరెడ్డి, పిన్నింటి సూరిబాబు, సీరపు బంగారుబాబు, ఇప్పిలి గోవింద్, అవ్వ సూర్యనారాయణ నియమితులయ్యారు.

ఉపకార వేతనాల పంపిణీ



విద్యార్థులకు ఉపకారవేతనాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్సీ రఘురాజు, తదితరులు

విజయనగరం: వివిధ సేవా, సంక్షేమ కార్యక్రమాల నిర్వహణ ద్వారా తిలక్ ఫౌండేషన్ సమాజానికి స్ఫూర్తిదాయకంగా నిలుస్తోందని ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు అన్నారు. నగరంలోని తిలక్ ఫౌండేషన్ కార్యాలయంలో విద్యార్థులకు శనివారం ఉపకార వేతనాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రఘురాజు ముందుగా స్వర్గీయ తిలక్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, స్వాతంత్ర్య సమరయోధుడు స్వర్గీయ కందాళ సబ్రహ్మణ్య తిలక్ పేరిట ఫౌండేషన్ ఏర్పాటు చేసి సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ఎస్ఎస్‌వీఆర్ఎం రాజు, కందాల అశోక్, సాయిబాబా, కె.విజయరామకృష్ణ, కోట్ల సుగుణాకరరావు, తదితరులు పాల్గొన్నారు.

వసతిగృహంలో వసతుల పరిశీలన



ఎస్సీ హాస్టల్‌ను పరిశీలిస్తున్న ఎస్ఈ ఉమాశంకర్ ,డీఈ పైడిరాజు

కొత్తవలస: స్థానిక పోలీస్‌స్టేషన్ సమీపంలోని ఎస్సీ బాలుర వసతి గృహంలో వసతులను కలెక్టర్ ఆదేశాల మేరకు ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ బి.ఉమాశంకర్ శనివా రం పరిశీలించారు. కొత్తవలస ఆర్‌ఓబీ సమీపంలో ఉన్న బీసీ బాలికల వసతిగృహం పాఠశాలకు దూరంగా ఉండడంతో దానిని బాలుర హాస్టల్ వద్దకు, బాలుర హాస్టల్‌ను బాలికల హాస్టల్‌కు మార్చాలని కలెక్టర్ సూచించారు. ఈ మేరకు ఎస్సీ హాస్టల్‌లో మౌలిక సదుపాయాలను ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ ఉమాశంర్ క్షుణ్ణంగా పరిశీలించారు. మరుగుదొడ్లు పాడయ్యాయని, వంట గది లేదని, హాస్టల్‌కు సరైన దారి లేనట్లు గుర్తించామని ఆయన తెలిపారు. మరమ్మతులు,ఇతర పనులకు సుమారు రూ.5 లక్షల వరకు ఖర్చవుతుందని ప్రాథమిక అంచనా వేశామని, నివేదికను కలెక్టర్‌కు పంపించనున్నామని చెప్పారు. ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ కె.వి. పైడిరాజు, ఏఈ సన్యాసిరావు తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యశ్రీ ద్వారా మెరుగైన సేవలు

• జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు



కార్యక్రమంలో మాట్లాడుతున్న జెడ్పీ చైర్మన్ శ్రీనివాసరావు

విజయనగరం ఫోర్ట్: ఆరోగ్యశ్రీ ద్వారా మరింత మెరుగైన సేవలు అందించేలా ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి చర్యలు చేపడుతున్నారని జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు అన్నారు. శనివారం స్థానిక తిరుమల మెడికవర్ ఆస్పత్రిలో ప్రథమ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మజ్జి శ్రీనివాసరావు మాట్లాడుతూ, ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్పత్రుల్లో ఆరోగ్యశ్రీ సేవలు ఒకేలా అందిస్తున్నట్లు చెప్పారు. కార్పొరేట్ ఆస్పత్రి విధానాన్ని జిల్లాకు తీసుకురావడం శుభపరిణామమన్నారు. కార్యక్రమంలో ఆస్పత్రి ఎం.డి తిరుమల ప్రసాద్, డాక్టర్ కృష్ణకాంతి, డాక్టర్ పద్మజ, డాక్టర్ మహేష్, ఏఓ నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

ఆకలి తీర్చడమే ఫుడ్ బ్యాంక్‌ల లక్ష్యం



ఫుడ్‌బ్యాంక్‌లో ఆహారం వడ్డిస్తున్న కోలగట్ల శ్రావణి, ఈశ్వర్ కౌశిక్

• నగర డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి

విజయనగరం: నగరంలో ఏర్పాటు చేసిన ఫుడ్ బ్యాంకులు అన్నార్తులకు ఆకలి తీరుస్తున్నాయని నగర డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి, జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు జి. ఈశ్వర్ కౌశిక్ అన్నారు. నగరంలోని ఎన్‌సీఎస్ థియేటర్ ఎదురుగా గల ఫుడ్ బ్యాంక్ వద్ద గౌరీ సేవా సంఘం కార్యదర్శి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ప్రతినిధి కనిశెట్టి సుధాకర్ తన తాతలు కనిశెట్టి పైడినాయుడు, పిల్ల సత్యారావుల జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన భోజన వసతిశాలను శ్రావణి, ఈశ్వర్‌కౌశిక్ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మానవసేవే మాధవ సేవగా భావించి స్వచ్ఛంద సంస్థలు, విజయనగరం కార్పొరేషన్ ముందుకు వచ్చి నాలుగు చోట్ల ఫుడ్ బ్యాంకులు ఏర్పాటు చేయడం గొప్ప విషయమన్నారు. డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి ఆలోచనలకు అనుగుణంగా 18 నెలలుగా ఎటువంటి అవాంతరాలు లేకుండా ప్రతిరోజూ నిరుపేదలకు అన్నప్రసాదం అందించడం అభినందనీయమన్నారు. ఆకలిగా ఉన్నవారికి పట్టెడన్నం దొరుకుతుందన్న భరోసా ఫుడ్ బ్యాంకుల ద్వారా పేద ప్రజలకు లభిస్తోందని చెప్పారు. ఆదివారం నుంచి సంతపేట జగన్నాథస్వామి వారి ఆలయంలో యోగా శిక్షణ కార్యక్రమాలు, సూర్య నమస్కారాలపై శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కేంద్ర ఆస్పత్రి సలహా మండలి సభ్యుడు ఆడారి నగేష్, గౌరీ సేవాసంఘం అధ్యక్షుడు కాంద్రేగుల శేఖర్, కార్యదర్శి కనిశెట్టి సుధాకర్, చిన్నారావు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

ఘంటసాలకు ఘన నివాళులు



ఘంటసాల విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న కళాపీఠం ప్రతినిధులు

విజయనగరం టౌన్: ఘంటసాల అమరగాయకుడని, ఆయన పాటలు అజరామరామని ఘంటసాల స్మారక కళాపీఠం వ్యవస్థాపకుడు ఎమ్.భీష్మారావు అన్నారు. ఘంటసాల వర్ధంతిని పురస్కరించుకుని శనివారం స్థానిక గుమ్చీ వద్దనున్న ఘంటసాల విగ్రహానికి పాలాభిషేకం నిర్వహించి, పూలమాలలు వేసి నివాళలర్పించారు. అనంతరం కొత్తపేటలో ఉన్న ఆర్యసోమయాజుల కాశీపతిరావు స్మారక భవనంలో నిర్వహించిన సంగీత విభావరి ఆద్యంతం ఆహూతులను ఆకట్టుకుంది. ఈ సందర్భంగా వర్ధమాన గాయనీ, గాయకులు ఘంటసాల పాడిన ఆపాత మధురాలను ఆలపించారు. కార్యక్రమంలో ధవళ సర్వేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ధాన్యం గింజనూ కొనుగోలు చేస్తాం



చీపురుపల్లి: ధాన్యం పరిశీలించి, మిల్లులకు పంపిస్తున్న వ్యవసాయ అధికారులు

చీపురుపల్లి/ గుర్ల: ప్రభుత్వం ఆదేశాల ప్రకారం రైతుల నుంచి ప్రతి ధాన్యం గింజనూ కొనుగోలు చేస్తున్నామని వ్యవసాయ శాఖ జేడీ త్రినాథస్వామి చెప్పారు. చీపురుపల్లి రైతుభరోసా కేంద్రం (ఆర్బీకే)-3 పరిధిలో ధాన్యం కొనుగోలు తీరును, గుర్ల మండలం లోని గూడెంలో రైతుల కల్లాల వద్ద నిల్వ ఉన్న ధాన్యాన్ని శనివారం ఆయన పరిశీలించారు. చీపురుపల్లి ఆర్బీకే-3 పరిధిలో రైతులకు సంబంధించిన ధాన్యానికి అక్కడికక్కడే ట్రక్ షీట్లు సిద్ధం చేసి మిల్లులకు పంపించారు. ఈ ఆర్బీకే పరిధిలో ఇంకా మిగిలి ఉన్న 84 టన్నుల ధాన్యం సేకరణ లక్ష్యాలను చేధించాలని సిబ్బందికి సూచించారు. గుర్ల మండలంలో ఇంకా రైతుల వద్ద ఉన్న 1300 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనగోలు చేస్తామని, ఎవ్వరూ ఆందోళన చెందాల్సిన పనిలేదని అన్నారు. ఆయన వెంట ఏడీఏ ఎన్.కోటేశ్వరరా వు, ఏఓలు సీహెచ్.రఘునాథ్, తిరుపతిరావు, వీఏఏలు ఉన్నారు.

రాజీతో ఇరువర్గాలకు ప్రయోజనం

• లోక్‌అదాలత్‌లో 2948 కేసులు పరిష్కారం



చీపురుపల్లి: లోక్ అదాలత్ నిర్వహిస్తున్న న్యాయమూర్తి విజయరామేశ్వరి



గజపతినగరం: కేసులు పరిష్కరిస్తున్న జడ్జి కనకలక్ష్మి



కొత్తవలస: లోక్ అదాలత్ నిర్వహిస్తున్న జడ్జి సూర్యకిరణ్‌శ్రీ



శృంగవరపుకోట: ఎస్.కోట న్యాయస్థానంలో లోక్ అదాలత్ నిర్వహిస్తున్న జడ్జి వాణి

చీపురుపల్లి: కేసుల పేరుతో ఏళ్లతరబడి కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయం,డబ్బు వృథా చేసుకునే బదులు ఇరువర్గాల జాతీయ లోక్ అదాలత్‌లో రాజీ మార్గంలో కేసులను పరిష్కరించుకోవడం వల్ల సత్వర న్యాయం లభిస్తుందని, ఇరువర్గాలకూ ప్రయోజనం ఉంటుందని స్థానిక మున్సిఫ్ మెజిస్ట్రేట్ కోర్టు న్యాయమూర్తి ఎం.విజయరామేశ్వరి అన్నారు. స్థానిక కోర్టు హాల్‌లో శనివారం జాతీయ లోక్‌అదాలత్ నిర్వహించారు. సివిల్,క్రిమినల్,తదితర 850 కేసులను రాజీ మార్గంలో పరిష్కరించారు.

గజపతినగరంలో..

గజపతినగరం: స్థానిక సివిల్ కోర్టులో ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ జూనియర్ సివిల్ జడ్జి బి.కనకలక్ష్మి ఆధ్వర్యంలో లోక్ అదాలత్ నిర్వహించారు. 923 కేసులను పరిష్కరించినట్లు జడ్జి తెలిపారు. న్యాయవాదులు, పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

ఎస్.కోటలో..

శృంగవరపుకోట: స్థానిక జూనియర్ సివిల్‌జడ్జి కోర్టులో శనివారం నిర్వహించిన జాతీయ లోక్‌అదాలత్‌లో 481 కేసులు పరిష్కరించినట్లు మండల న్యాయ సేవా కమిటీ చైర్‌పర్సన్ సబ్బవరపు వాణి తెలిపారు. జూనియర్ సివిల్‌జడ్జి కోర్టులో 18 ఐపీసీ కేసులు, 9 చెక్‌బౌన్స్ కేసులు, 7 మనీసూట్స్, 2 టైటిల్ కేసులు, 8 ఈపీ, 1 మనోవర్తి, 1 పీఎల్‌సీ కేసులు, ద్వితీయశ్రేణి న్యాయస్థానంలో 435 క్రిమినల్ కేసులను పరిష్కరించారు. అదాలత్‌లో ఏపీపీ కేశవరావు, పలువురు న్యాయవా దులు, పోలీస్, అబ్కారీ శాఖల అధికారులు, పలు బ్యాంకర్లు పాల్గొన్నారు.

రూ.30.08 లక్షల అపరాధ రుసుం వసూళు

కొత్తవలస: స్థానిక జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో శనివారం నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్‌లో కొత్తవలస, లక్కవరపుకోట, వేపాడ మండలాలకు సంబంధించిన 694 కేసులు రాజీ చేసినట్లు జూనియర్ సివిల్ జడ్జి,లోక్ అదాలత్ చైర్‌పర్సన్ ఎస్.సూర్యకిరణ్‌శ్రీ తెలిపారు. ఈ కేసులకు సంబంధించి రూ.30.08 లక్షలు అపరాద రుసుం వసూళు అయిందని చెప్పారు. న్యాయవాదులు సీహెచ్.ప్రసాద్, ఎం.వి.గిరి, కె.అచ్చిబాబు తదితరులు పాల్గొన్నారు.